# అందని స్పందన

## ఆకెళ్ళ రామచంద్ర రావు

"అనూ....అనూ...."

"అనూ....అనూ..."

"వస్తున్నా..."

"అనూ..."

"ఏమిటా గావుకేకలు; ఏదో పన్లో వుంటే.... వక్కపొడి ఎదురుగుండానే వుందిగా...."

"ఈ పుస్తకం ఎక్కడ కనపడింది ?"

"అదా! బీరువా వెనకాల పడిందని మధ్యాన్నం పనిమనిషి ఇల్లూడుస్తూ తీసింది...దీనికోసం నన్ను పిలవాలా...."

"ఇలాంటి పుస్తకం ఇష్ట వచ్చినట్టు పారేసుకుంటామా, నీకు ఏదీ విలువ తెలీకుండాపోతోంది."

"బావుందండీ! నే పడేసేనేమిటి"

"అది కాదోయ్! చదువుకున్నదానివి...కాస్త పుస్తకాల్ని జాగ్రత్త చేయడం...."

"సరేలెండి...మొదలెట్టారా..." గిరుక్కున లోపలికెళ్లిపోయింది అను. ఆమె పూర్తి పేరు అనూరాధ.

ఆమెవెళ్లిన వేపే చూస్తు వుండిపోయాడు శివరామ్. నెగ్లిజెన్స్, రెక్‌లెస్‌నెస్....ఇగ్నొరెన్స్....పూలిష్‌నెస్-రకరకాలుగా అనుకున్నాడు.

నెమ్మదిగా అతని చూపు పుస్తకం మీదికి మళ్లింది. ఆ పుస్తకాన్ని చూస్తూంటే ప్రాణం వుసూరుమంది. అట్టచిరిగిపోయింది. కొన్ని పేజీలు, మూలలు పురుగులకి అప్పుడే ఆహారమైపోయాయ్!

"వస్తువులంటే శ్రద్ధలేదు...లక్ష్యం లేదు." పుస్తకం తీసుకున్నాడు. అట్ట తిరగేయగానే "శివరామ్, 1979 డిసెంబర్ 29" అని వుంది. ఎన్నాళ్ళయిందీ పుస్తకం కొని!

అసలు కొనాలంటే దొరికిందా! ఎన్నిషాపులు తిరిగాడు? ఎంతమందిని అడిగాడు? ఎన్ని లైబ్రరీల్లో ట్రయ్‌చేశాడు? చివరకు కోఠీలో వైజాగ్ కాంప్లెక్స్-ఓ షాపులో-ఆ నెలలో తన జేబు ఖర్చులుకూడా తగ్గించుకుని కొనుక్కుని తీసుకున్నాడు.

"ప్చ్...ఎంత సరదాపడి కొన్నానో....ఏ ముహూర్తాన కొన్నానో....ఆ పుస్తకం చదవడమే పళ్ళేదు."

చక్కున టేబుల్‌మీద టేబుల్‌లాంప్ తీసుకున్నాడు శివరామ్. ఆ పుస్తకాన్ని అలాచూస్తూంటే చదవడంమాటెలా వున్నా మనస్సు కలుక్కుమంటోంది!

ఒకప్పుడు తను ఒరేషియస్ రీడర్...ఎలాంటి రీడింగ్ హేబిట్....ఓహ్! కనబడ్డ ప్రతిపుస్తకం చదివేవాడు. చిత్తుకాయితంకూడా! రాత్రి పడుకోబోయేముందు కనీసం ఓ గంటైనా చదవందే నిద్రపోయేవాడా! అలాంటిది ఒక్క రెండేళ్లలో ఎంత మార్పు! తనకి తెలీకుండావే...ఏమిటీ మార్పు! తన అభిరుచులు, ఆశలు, ఆశయాలు మైపోయాయ్!

ఏమిటీ జీవితం?

ఆఫీసులో మొగుడు-

ఇంట్లో పెళ్లాం

రెండింటి మధ్యా బంతిలా తనా!

ం ం ం

వర్షం పడుతోంది సామాన్యుడి నసలా.

అజ్ఞానంలా చీకటి-

రయ్‌మని గాలి-

పూనకం వచ్చినట్టు తలాడిస్తూ చెట్లు-

రాత్రి తొమ్మిదిగంటలవేళ-

ఈజీ ఛైర్‌లో శివరామ్-చేతిలో పుస్తకం, నోటో సిగరెట్, కళ్లలో ఏకాగ్రత-

గాలి తెరలు తెరలుగా కిటికీ తెరల్ని తాకుతోంది!

దూరంగా ఎక్కడో గాలిలో కలసిపోయిన గాయని కంఠం-అదేదో మంచి ట్యూన్, తీయని జ్ఞాపకంలా-

గాలికి గదిలో కేలండర్ వూడి కిందపడింది.

ఏమీ గమనించే స్థితిలో లేదు శివరామ్. పూర్తిగా పుస్తకం చదవడంలో నిమగ్నుడై-రచయిత భావ వీచికల్లో-

"ఏమండీ ! వక్కపొడి వేసుకున్నారా ?" గదిలోకి తొంగి చూసింది అనూరాధ.

"......................"

"ఏం దీక్షో అబ్బాయిగారికి!" వెక్కిరించినట్టు కళ్ళు పెద్దవి చేసి, లోపలికెళ్ళిపోయింది.

శివరామ్ ధ్యానం చెక్కు చెదరలేదు, పేజీలు తిరుగుతున్నాయ్!

చదివే కొద్ది అతనికో ఆత్రం, పట్టుదల- ఎలాగైనా రెండ్రోజుల్లో పూర్తి చెయ్యాలి. కాదు, ఈ రాత్రే పూర్తి చెయ్యాలి- తీర్మానం.

ఉన్నట్టుండి అతని మీద నీలాకాశం విరుచుకు పడ్డయింది!

"ఏమిటండీ అంత సీరియస్‌గా... పరీక్షలొచ్చేశాయా?...." అనూ తన పైటతో శివరామ్ ముఖాన్ని కప్పేసింది.

అనూ!" "డోంట్ బి సిల్లీ

"డోంట్ బి చైల్డిష్..."

పుస్తకం వేలితో మూసి పట్టుకుని ఆమె కళ్ళలోకి చూశాడు శివరామ్.

ఆమె నవ్వుతోంది.

తననే చూస్తూ నవ్వుతోంది.

అంతే-

ఆమె నవ్వుకి అతని కోపం వొద్దని ... అలే అయింది.

ఎప్పుడూ అంతే-అలాగే అవుతుంది. ... నెస్ అది-ఆమెకీ తెలుసు!

ఆమె నవ్వు అతనికో తీయని షాక్, ... ఎన్నో అందాలు ఆమెకు తెలీని, తన ... వింత సొగసులు!

అతనిమీదికి వొంగింది ఆమె. కళ్లలో ... కనుసైగతో కావ్యాలు రాయించే ఆమె క... మైన అమ్మాయి పొగరుకి సంకేతంలా ... విదేశీ మందునైనా విసిరి కొట్టించే ... ఆమె-తన కలల పంట-తనదైపోవడం ...

"మాట్లాడవేం ?" ఆమె బుగ్గమీద ...

"ఏం మాట్లాడను, తమరు పుస్తకం ... కూర్చుంటే....ఇటియ్యండి...." సుతారం... కొని బల్లమీద పారేసింది.

"ఏమిటా పుస్తకం?" కొత్తగా వేసి... చూస్తూ అడిగింది.

"ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్"

"అంటే ఏమిటో తెల్సా?" నవ్వింది.

అప్పటికే ఆమె చీర ఆకాశంబు ... శంభుని శిరంబు ... వివేక భ్రష్ట సంపా... అయిపోయింది.

"నువ్వనుకున్నది మాత్రం కాదు" నవ్వా... చటుక్కున ఆమెను దగ్గరకు తీసుకు... తన గుండెలకు అదుముకున్నాడు ... మరింత ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఆమె ... లాడుతోంది ఆనందంగా.

బయట వాన రొద-

ఎక్కడో పిడుగు పడింది-

ఆమె అతనికి మరింత చేరువైంది.

పెదవుల అస్పష్ట మౌన గీతానికి ... గుండెల చప్పుడు మృదంగ ధ్వనిలా-

జీవనరాగంలో సాగేపాట!

అదో అనుభవం.

ఇప్పుడు సుపరిచితం.

అదే అనుభవం కానప్పుడు?

ఆరాటం!

అంతాఇంతా కాదు, పిడికిలి గుండెకి ...

ం ం ం ం

"అమ్మాయిగారు! సినిమా కొస్తారా?" ... మైన కొద్ది రోజులకే అడిగేశాడు. లోక్‌గా ... యం చాలా మామూలుగా అయింది. లత ...

లత శివరామ్ కజిన్ సిస్టర్. అనూరాధని ... సారి వాళ్ళింట్లోనేచూశాడు. కళ్ళుజిగేల్‌మ...

"మా అన్నయ్య శివరామ్; ఎమ్.ఎ. ... మిక్స్"

"నమస్కారమండీ!" అనూలాంటి అందమైన అమ్మాయి చేతులు జోడించేసరికి గాలో తేలిపోతున్న ఫీలింగ్.

ఆమెకు అకౌంటెన్సీ. ఎకనామిక్స్ కాట్ అని తెలిసినప్పుడు విలవిల్లాడిపోయాడు.

లతా వాళ్ళింట్లోనే పాఠాలు!

క్రమంగా లత పిక్చర్‌లోకి రావడం మానేసింది. ఆమెలేకుండానే పాఠాలు జరిగిపోయాయి.

జీవితాంతం అనూకి ఎకనామిక్స్ పాఠాలు చెప్పే బాధ్యతవుంటే ఎంత బావుణ్ణు అని అనుకోని రోజు లేదు.

ఓరోజు సాయంత్రం-

డాబామీద లెసన్ అయిపోయింది. సూరీడు డిపాజిట్ పోయిన అభ్యర్థిలా మాయమైపోయాడు.

ఆవేళ్టితో సిలబస్ పూర్తి. తలుచుకుంటేనే దిగులు - ఇక ఈ సజీవ శిల్పం కళ్ళెదురుగా వుండదు!

కళ్ళలో నిండిన ఆమెరూపాన్ని కళ్ళతోనే అడిగాడు గురుదక్షిణ.

అవుననీ కాదనీ అన్లేదు.

ఎటోచూస్తూ వుండి పోయింది.

"ఏయ్......నిన్నే......"

"అనూ......అనూ......" తనగొంతు తనకే వినబడనట్టుగా—

ఆమె చెంపమీద చెయ్యివేసి సుతారంగా తన వేపుకి తిప్పుకున్నాడు.

ఆమె ఏం మాట్లాడలేదు!

ఆ మౌనం తనలో సస్పెన్స్ పెంచేస్తోంది. అనాదిగా స్త్రీ పురుషుల మధ్య వున్న దుర్భేద్యపు తెర!

ఆమెను తాకినప్పుడు గుండెల్లో రెండు గోదారి ఎక్స్‌ప్రెస్‌లు పరిగెత్తిన చప్పుడు.

"కోరికను చంపుకోవడం కన్నా మనల్ని మనం చంపుకోవడం నయం" ఎవరో అన్నారు. ఆ ఊహ రాగానే - చటుక్కున ఆమెను కౌగలించుకున్నాడు.

ఆరాధించే పెదవుల్ని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నాడు.

ఆ నాటి నుంచీ ఆనవాయితీ అయిపోయింది. కలుసుకున్న ప్రతి రోజూ — విడిపోయే ప్రతీ సారి-

సూరీడు గోదార్లో వాలే సమయానికి వొడ్డున ఆమె దగ్గర వాలేవాడు. వొడ్డున ఆగిన పడవల మీద సాగబోయే సంసార నౌకను గూర్చిన కబుర్లు, కళ్ళతో కవ్వింతలు, మనసుల్లో ఇష్టాలకి మొహమాటం తెరలు, చీకటి పడితే వాళ్ళింటిదాకా బాడీగార్డు పోర్షన్లోయో!

వేప చెట్టు చాటున తీపి పిడోక్కలు!

మళ్ళీ తెల్లారే దాకా ఎంత నిరీక్షణ!

నిరీక్షణలో ఆనందం, తెలీని ఉషారు! నిద్ర ఎప్పుడు పట్టేదో తెలీదు!

తెల్లవారితే ఎదురు చూపులు — గంటలు — నిమిషాలు, సెకన్లు, లిప్తపాటు కాలం కూడా!

కాలంతో నిమిత్తం లేని నిరీక్షణ!

సిద్దైన మనసు ఆమెగా మూర్తీభవించిన ఆవాలైన కోకలో ఎదురొస్తుంటే — ఆ థ్రిల్ — ...ఓహ్......అదంతే....

ఆ థ్రిల్ ఏది?

ఎక్కడికి పోయింది?

ఎందుకు పోయింది?

ఎందుకు పోవాలి?

ఇప్పుడు తను ఆమెని ఉపేక్షిస్తున్నాడా?

లేదే....

మరయితే ఎందుకామెను అలక్ష్యం చేస్తున్నావ్?


# ఉబ్బస వ్యాధికి ఉత్తమ చికిత్స

గౌతమీ ప్రజా వైద్యశాల. ఫోన్: 53737

## డాక్టర్ సుంకు బలరామ్ L·A·M·&S· (మదనపల్లి డాక్టర్)

డాక్టర్ జయసూర్య మార్గ్, రామకోటి, హైదరాబాద్—500 001.

### మా క్యాంపుల వివరములు

| | | | | |
|---|---|---|---|---|
| 1వ తేదీ | గుంటూరు | : | కన్యకాపరమేశ్వరీ ఆలయంలో | ఉ. 9 గం. నుండి మ. 2 గం. |
| 1వ తేదీ | విజయవాడ | : | శ్రీ బృందావన్ లాడ్జిలో | సా. 5 గం. నుండి రా. 8 గం, |
| 2వ తేదీ | గుడివాడ | : | జిల్లా పరిషత్ బంగళాలో | ఉ. 8 గం. నుండి మ. 12 గం. |
| 2వ తేదీ | ఏలూరు | : | శ్రీ ఆంజనేయస్వామి ధర్మశాల | మ. 1 గం. నుండి మ. 2.30 గం. |
| 3వ తేదీ | రాజమండ్రి | : | హోటల్ అప్సర | సా॥ 6 గం॥ నుండి రా॥ 9 గం. |
| 3వ తేదీ | విశాఖపట్నం | : | హోటల్ పనోరమ | ఉ॥ 10 గం॥ నుండి మ॥ 2 గం. |
| 4వ తేదీ | ఖమ్మం | : | మయూరా లాడ్జి | ఉ॥ 8 గం॥ నుండి మ॥ 12 గం. |
| 10వ తేదీ మరియు 25వ తేదీ | చిలకలూరిపేట | : | గంగాభవన్ లాడ్జి | మ॥ 1 గం॥ నుండి మ॥ 3 గం. |
| | నరసరావుపేట | : | శ్రీనివాసా లాడ్జి | సా॥ 3 గం॥ నుండి రా॥ 6 గం. |
| | ఒంగోలు | : | గౌతమీ నర్సింగ్ హోం, తాతా బిల్డింగ్, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద | |
| 14వ తేదీ | అనంతపురం | : | బృందావన్ లాడ్జి | ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం. |
| 15వ తేదీ | తిరుపతి | : | హోటల్ విక్రం | ఉ॥ 8 గం నుండి మ॥ 12 గం. |
| 15వ తేదీ | పలమనేరు | : | ఆర్.అండ్ బి. ట్రావెలర్సు బంగళా | సా॥ 4 గం నుండి 6 గం. |

గమనిక:—ప్రతి నెల తేది 1, 2, 3, 4, 10, 14, 15, 25 మినహా మిగతా తేదీలలో డాక్టర్‌గారు హైదరాబాదులో వుంటారు.

ఆమె నాపై మునపటి శ్రద్ధ కనబరుస్తుందా? లేదు.

కారణం ?

నిన్నుబట్టే ఆమె అలా తయారయింది,

ఎందుకిలా మనుషులు యంత్రాల్లా తయారవుతున్నారు ?

ఒకనాటి ఆ ఆరాటం, ఆమోజు, క్రేజ్ థ్రిల్ ఎందుకు మాసిపోవాలి?

"శివా?"

"ఊఁ....."

"ఏమిటాలోచిస్తున్నావ్?"

తక్కున ఆమెను వదిలేశాడ శివరామ్.

అతనికి ఏదోలా వుంది!

కొన్నేళ్ళు ఆమె కడగంటి చూపు కోసం అల్లాడిపోయాడు తను అలాంటి ఆమె సముఖంలో వుంది. చేయిచాచి పిలుస్తోంది ...ర్యగా! అయినా తను పట్టించుకోవడం లేదు.... కారణం ?

ఎందుకిలా అయిపోయాడు?

"వాట్ హేపెండ్ శివా?" ...ముగా అడుగుతోంది అనూ. నగానికి ...పోయిన చీరసజీవ సౌందర్యం అనుకు...వాడు అప్పుడయితే!

"అనూ! ప్లీజ్ గో అవుట్. నన్ను కాసేపు వంటరిగా వుండనీ" ఏదో చూస్తు అన్నాడు.

చిత్రంగాచూసింది అనూ.... తనికేమయిందో ఆమెకు అంతుపట్టలేదు, మనస్సు బావోలేదని మాత్రం తెలిసింది. గదిలోంచి నెమ్మదిగా బయటకు నడిచింది.

శివరామ్ సీరియస్‌గా సిగరెట్ వెలిగించాడు.

బల్లమీద పుస్తకం అస్తవ్యస్తంగా పడివుంది పదేళ్ళ తరువాత బెజవాడ ప్లాట్‌ఫామ్ మీద కనబడ్డ పాత స్నేహితుడిలా!

తనెక్కడికి పోతున్నాడు?

తన అలవాట్లు, అభిరుచులు.. ?

జీవన యంత్రం కింద కంకరా—అంతేనా?

"టీ తెమ్మన్నారా?" ...... అనూరాధ, రాత్రివేళ అప్పుడప్పుడు టీ తాగుతూ వుంటాడు శివరామ్.

ఒక్కసారి ఆమెను చూసి, ...లో అలుముకున్న సిగరెట్ పొగని చూస్తునాడు.

"అనురాధను తను సరిగాపట్టించుకోవడంలేదు. పిచ్చి పిల్ల......."




"ఏమిటలా వున్నారు? ఏమిటా ఆలోచన?" దగ్గరగా వచ్చి భుజం మీద చెయ్యేసింది.

ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు అదే చెయ్యి....మృదువుగా తమలపాకు లిచ్చేమె తని చెయ్యి—మరి మునపటిలా లేదేం? ఆ స్పర్శ షాక్ ఇవ్వడం లేదేం? కారణం!

ప్రేమికులు జీవితంలో దగ్గరకాకూడదా?.... ప్రేమ ఫలించకపోతేనే సజీవంగా వుంటుందా?

ప్రేమ ఫలించడం శాపమా? వరమా?

సొగసు సొంతమైతే సొగసుండదా!

పుస్తకం – ఈ పుస్తకంమాటేమిటి? దొరక్క దొరక్క దొరికిన పుస్తకం. దీనికోసం వెతుక్కోని క్షణంలేదు. నిజంగా దొరికి నాకే దొరికిందా అని ఆశ్చర్య... నాచేతికొచ్చి, నాచేరువలోవుండి,నాతోవుం... కూడా దాన్ని పూర్తి చెయ్యలేక పోతున్న చిత్రం!

ఇది నా లోపమా?

పరిసరాల ప్రభావమా?

—అంతులేని అంతర్మథనం!

"వాట్ హేపెండ్‌టు ప్రీతమ్ ఎని నైట్" గుసగుసలాడింది అనురాధ.

"ఎంతో ఆసక్తిగా మొదలు పెట్టినా ... దాటలేక పోతున్నా......"